

జాజిరెడ్డిగూడెంలో బారులుదీరిన ఓటర్లు



తిరుమలగిరి : తాటిపాములలో ఎన్నిక సమయం ముగిసే సమయానికి ఓటు కోసం బారులు తీరిన ఓటర్లు

# తుంగతుర్తిలో పెరిగిన పోలింగ్

- **మాలీపురంలో ఓటేసిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దంపతులు**

తిరుమలగిరి, నవంబర్ 30 : తుంగతుర్తి నియోజక వర్గంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. 9 గంటల వరకు మద్దకొడిగా సాగిన ఓటింగ్ 11 గంటల తర్వాత ఊపందుకున్నది. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరారు. యువత పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొన్నది. ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ కొనసాగింది. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దంపతులు మాలిపురం పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2,55,017. పోలైన ఓట్లు 2,23,163. పురుషులు 1,13,229. స్త్రీలు 1,09,932. ఇతరులు 02. పోలింగ్ శాతం 87.51గా నమోదైంది. 2018లో 86.3 శాతం పోలింగ్ నమోదైంది.

## మండలాల వారీగా పోలింగ్ శాతం..

- తిరుమలగిరి మండలంలో మొత్తం ఓట్లు 32,333 ఉండగా 28,781 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 14,521, స్త్రీలు 14,260 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 89.01 శాతం పోలింగ్ నమోదైంది.
- మోత్కూర్ మండలంలో మొత్తం ఓటర్లు 26,953 ఉండగా పోలైన ఓట్లు 22,881. పురుషులు 11,515, స్త్రీలు 11,366 మంది ఓటేశారు. 84.89 శాతం పోలింగ్ జరిగింది.
- అడ్డగూడూరు మండలంలో మొత్తం ఓటర్లు 22,631. పోలైన ఓట్లు 20,036. పురుషులు 10,117, స్త్రీలు 9,919 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.53 శాతం పోలింగ్ నమోదైంది.
- శాలిగౌరారం మండలంలో మొత్తం ఓటర్లు 39,386, పోలైన ఓట్లు 34,239. పురుషులు 17,284, స్త్రీలు 16,955 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.93 శాతం పోలింగ్ నమోదైంది.
- జాజిరెడ్డిగూడెం మండలంలో మొత్తం ఓటర్లు 23,826. పోలైన ఓట్లు 21,348. పురుషులు 10,826, స్త్రీలు 10,522 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 89.60 శాతం పోలింగ్ నమోదైంది.
- నూతనకల్ మండలంలో మొత్తం ఓటర్లు 28,135. పోలైన ఓట్లు 24,675. పురుషులు 12,508, స్త్రీలు 12,167 ఓటు హక్కును వినియోగించుకున్నారు. 87.70 శాతం పోలింగ్ నమోదైంది.
- నాగారం మండలంలో మొత్తం ఓటర్లు 23,691. పోలైన ఓట్లు 20,631. పురుషులు 10,628, స్త్రీలు 10,002 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. 87.08 శాతం పోలింగ్ నమోదైంది.
- మద్దిరాల మండలంలో మొత్తం ఓటర్లు 24,665. పోలైన ఓట్లు 21,582. పురుషులు 11,024, స్త్రీలు 10,557 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 87.50 శాతం పోలింగ్ నమోదైంది.
- తుంగతుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 33,397. పోలైన ఓట్లు 28,990. పురుషులు 14,806, స్త్రీలు 14,184 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. 86.80 శాతం పోలింగ్ నమోదైంది.



తిరుమలగిరి : నందాపురం గ్రామంలో ఓటు వేయడానికి వస్తున్న వృద్ధులు



అడ్డగూడూరు : ధర్మారంలో వీల్‌చైర్‌లో ఓటు వేయడానికి తీసుకువస్తున్న వృద్ధురాలు



నాగారం : వర్ధమానుకోటలో బారులు తీరిన ఓటర్లు



అర్వపల్లి : పర్సాయపల్లిలో ఓటు వేసేందుకు స్ట్రెచర్‌పై వచ్చిన ఓటరు



తిరుమలగిరి : నందాపురంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న రైతులు



తుంగతుర్తిలో క్యూలైన్‌లో వేచి ఉన్న మహిళా ఓటర్లు



మోత్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



అడ్డగూడూరు : చౌళ్లరామారంలో ఓటు వేయడానికి క్యూలైన్‌లో వేచి ఉన్న మహిళా ఓటర్లు



తుంగతుర్తిలో క్యూలైన్‌లో వేచి ఉన్న పురుష ఓటర్లు



నూతనకల్ : లింగంపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు



మద్దిరాల : గుమ్మడవెల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి బారులు తీరిన ఓటర్లు